క్లుప్తంగా

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు మేలు



యువకులతో సమావేశమైన ఎంపీటీసీ రామునాయుడు

కె.కోటపాడు: రాష్ట్రంలో ఐదేళ్లపాటు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధితో సీఎం జగన్ సువర్ణపాలన అందించారని ఎంపీటీసీ వర్రి రామునాయుడు తెలిపారు. సూదివలసలో యువకులతో ఆయన సమావేశమయ్యారు. జగన్ పాలనలో గ్రామాన్ని ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. వివక్ష లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని అందించారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టెంట్లు, తాగునీరు తప్పనిసరి



రాచపల్లి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రరావు

మాకవరపాలెం: ఉపాధి పనులు చేపట్టే ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు తప్పనిసరిగా ఉండా లని ఎంపీడీవో చంద్రరావు సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని రాచపల్లి, పైడిపాల, తదితర గ్రామాల్లో ఉపాధి పనులను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మస్టర్ షీట్లను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఎంత పనిచేస్తే గిట్టుబాటు కూలి వస్తుందో కూలీలకు అవగాహన కల్పించాలని టెక్నికల్ సిబ్బందికి సూచించారు. వేసవి నేపథ్యంలో పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నీటి గంట పక్కాగా అమలు



విద్యార్థులతో నీటిని తాగిస్తున్న ఎంఈవో మూర్తి

మాకవరపాలెం: పాఠశాలల్లో నీటి గంట కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని ఎంఈవో పి.ఎస్.ఎన్.మూర్తి ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుంచి నిత్యం పాఠశాలల్లో మూడు దఫాలుగా నీటి గంట కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. వేసవి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో ఆయన నీటి గంట కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ విషయంలో ఏ మాత్రమూ నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

మద్యం విక్రేతపై కేసు నమోదు

బుచ్చెయ్యపేట: వడ్డాదిలో మద్యం విక్రేతపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ డి. ఈశ్వరరావు తెలిపారు. సోమవారం తమ సిబ్బందితో దాడి చేసి మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని నుంచి 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



చిన్నారుల కోలాటం

నాతవరం: బుచ్చెంపేట నూకాలమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కోలాటం ఎంతగానో ఆకట్టుకుంది. కనులు మిరమిట్లు గొలిపే విధంగా బాణసంచా కాల్చారు. ఇక్కడ ఏనుగు తొండంలో వినాయకుడు గుడి ఎత్తయిన నాగసర్పంతో కూడిన శివలింగం, అంజనేయ స్వామి లక్ష్మిదేవితోపాటు ఆలయ ప్రాంగణంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలకరించారు.



బుచ్చెయ్యపేట మండలం పెదపూడిలో అమ్మవారిని దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



మామిడిపల్లిలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు



బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

నూకాలమ్మ.. చల్లంగ చూడమ్మా

- అంబరాన్నంటిన అమ్మవారి జాతర
- కనుల పండువగా సాగిన ఘటాల ఊరేగింపు
- అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

చోడవరం: కొత్త అమావాస్య సందర్భంగా నూకాలమ్మ జాతర కనులపండువగా సోమవారం జరిగింది. నాగ దేవతల నృత్యాలు.. పులివేషాల ప్రదర్శనలు, అమ్మవారి ఉత్సవ గరగల ఊరేగింపులో తీన్‌మార్ డప్పుల మోతలతో సంబరం అంబరాన్నంటింది. ఉదయం నుంచి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో చోడవరం నూకాలమ్మ ఆలయం కిటకిటలాడింది. వీరికి ప్రత్యేక క్యూలైన్లు, మరో పక్క మజ్జిగ, ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేక విద్యుత్ సెట్లతో అలంకరించడంతో సర్వాగ సుందరంగా దర్శనమిచ్చింది. సాయంత్రం అమ్మవారి ఘటాల ఊరేగింపు చూసేందుకు పట్టణ, పరిసర ప్రాంతాల వారు పెద్ద ఎత్తున తరలిరావడంతో రోడ్లన్నీ కిటకిటలాడాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నర్సీపట్నం: నూకాంబిక అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అబిద్‌సెంటర్‌లో అమ్మవారి దేవాలయం వద్ద వేకువజాము నుంచి బారులు తీరారు. సాయంత్రం వరకు ఆలయం వద్ద రద్దీ తగ్గలేదు. ఆలయ చైర్మన్ ధనిమిరెడ్డి నాగు, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళితవాడ నుంచి అమ్మవారి ఘటాలు డీసీసీబీ మాజీ చైర్పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు ఇంటికి చేరుకున్నాయి. అక్కడ నుంచి అమ్మవారి ఆలయానికి చేరుకున్నాయి. పూజారిని ఊయలలో ఊపి గరగలను అమ్మవారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు, టెంట్లు ఏర్పాటు చేశారు.

ఆకట్టుకున్న జిల్లా స్థాయి మహిళల కోలాట పోటీలు

దేవరాపల్లి: మామిడిపల్లిలో నూకాలమ్మ తల్లిని అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దర్శించుకున్నారు. తొలుత ఆయనకు జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ కర్రి సూరినాయుడు, ఉప సర్పంచ్ చల్లా సుధాకర్, పూడి కృష్ణంనాయుడు, నెక్కెళ్ల దేముడుబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు తదితర గ్రామ పెద్దలు, మహిళల కోలాట ప్రదర్శనల నడుమ ఘన స్వాగతం పలికారు. జిల్లా స్థాయి మహిళల కోలాట పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

బుచ్చెయ్యపేట/రావికమతం: నూకాలతల్లి పండగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పలు గ్రామాల్లో ఆలయాల వద్ద భక్తులు అగ్నిగుండం తొక్కి అమ్మవారిపై భక్తిని చాటుకున్నారు. పెదపూడి, ఆర్.భీమవరం గ్రామాల్లో నూకాలతల్లిని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల వద్ద అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. కేపీ అగ్రహారంలో జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందెం నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

కె.కోటపాడు: నూకాంబిక పండగ సందర్భంగా కె.కోటపాడు, దాలివలస గ్రామాల్లో అమ్మవారికి వైఎస్సార్‌సీపీ మాడుగుల అసెంబ్లీ అభ్యర్థిని ఈర్లె అనురాధ ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, ఉప సర్పంచ్ రెడ్డి అరుణ, దొగ్గ ఉమాశంకర్, వంటాకు నాయుడు, గంతకర్ల సతీష్, వంటాకు శ్రీను, శ్రీకాంత్ శ్రీను, ద్వారపూడి శ్రీను, డోకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

మాకవరపాలెం: కొత్త అమావాస్య సందర్భంగా మండలంలో నూకాలమ్మతల్లి పండగ ఘనంగా నిర్వహించారు. కొండలఅగ్రహారంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. రుత్తల నారాయణమూర్తి, కొండలఅగ్రహారం సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియ్యమ్మ, రమణ, చిన్న పాల్గొన్నారు.

మాడుగుల/రూరల్: మండలంలో ఎం. కోడూరు, సత్యవరం, కింతలి వల్లాపురం, తదితర గ్రామాల్లో నూకాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. కె.జె.పురం చెరకు కాటా ఆవరణలో నూకాంబిక అమ్మవారిని మాలాధారణ భక్తులు పసుపు జలంతో శుద్ధి చేశారు. మోదమాంబ ఆటో వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

రోలుగుంట: కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలందుకుంటున్న నూకాలమ్మ పండగను రోలుగుంటలో ఘనంగా నిర్వహించారు. ముందు రోజు రాత్రి మునిసిబ్ కుటుంబీకులు ఆధ్వర్యంలో గరగలను డప్పుల వాయిద్యాలతో గ్రామ వీధుల్లో ఊరేగించి రాత్రంతా జాగారం చేశారు.

చీడికాడ: చినగోగాడ, చీడికాడ దేవాలయాలతోపాటు అర్జునగిరి నూకాలమ్మ పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఎటువంటి అసౌకర్యం రాకుండా ఏర్పాట్లు చేశారు.



నర్సీపట్నం: ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



కె.జె.పురం చెరకు కాటా ఆవరణలో..



నర్సీపట్నం: అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ కట్టిన భక్తులు



కె.కోటపాడులో అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ, ఎంపీపీ జగన్‌మోహన్



కొండలఅగ్రహారంలో అన్నసమారాధనలో భక్తులు



రావికమతం: కొత్తకోటలో



మాడుగుల మండలం ఒమ్మలిలో భక్తులతో కిటకిటలాడుతున్న నూకాలమ్మ ఆలయం



చోడవరం నూకాలమ్మ గుడి వద్ద సంబరం



కె.జె.పురంలో నూకాంబిక అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



చోడవరం నూకాలమ్మ అమ్మవారి ఊరేగింపు సంబరంలో వేషధారుల నృత్య ప్రదర్శన

ప్రజలను ఓటు అడిగే హక్కు మనకే ఉంది

చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



రొంగలిపాలెం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

రోలుగుంట: ప్రజలను కలిసి ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉందని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. మండలంలో పలు గ్రామాలను సోమవారం ఆయన సందర్శించి స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే మన ప్రభుత్వ హయాంలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంలో సఫలమయ్యారన్నారు. అభివృద్ధి, సంక్షేమం భేష్‌గా అమలైందన్నారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అందరూ సమష్టిగా పని చేసి, గత ఎన్నికల కంటే మెజార్టీ తేవాలని కోరారు. జె.పి అగ్రహారంలో చిటికెల వెంకట సత్యన్నారాయణ, రొంగలిపాలెంలో రెడ్డి లోవరాజు, కుసుర్లపూడిలో మడ్డు అప్పలనాయుడు, రత్నంపేటలో తమటపు సత్యంనాయుడు, ఉలబాల రాము, పోతల లక్ష్మీశ్రీనివాసరావు, రేవళ్ల ఈశ్వర్రావు, పాచిలి రామకృష్ణ, కొమరవోలులో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకటరామన్, బోలెం దొరబాబు తదితరులను కలిసి భారీ మెజార్టీతో తన విజయానికి కృషి చేయాలని కోరారు.

రోలుగుంట గ్రామ వలంటీర్ల రాజీనామా

రోలుగుంట: ప్రజా సేవలో అంకితభావంతో పనిచేస్తున్న తమపై చంద్రబాబు కుట్రపూరితంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ రోలుగుంటలో 25 మంది వలంటీర్లు సోమవారం మూకుమ్మడి రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి ఆదరణ చూసి జీర్ణించుకోలేక చంద్రబాబు, పవన్ కల్యాణ్ తమపై లేనిపోని విమర్శలు చేయడం తగదన్నారు. నేటి నుంచి ప్రజల్లోకి సంక్షేమాల గురించి వివరిస్తామన్నారు. ఎమ్మెల్యేగా ధర్మశ్రీని, ఎంపీగా బూడి ముత్యాలనాయుడిని భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తామన్నారు.



రాజీనామా పత్రాలు చూపిస్తున్న రోలుగుంట వలంటీర్లు



రాజీనామా పత్రాలతో పాలకపాడు వలంటీర్లు

పాలకపాడు పంచాయతీలో 16 మంది

గొలుగొండ: పాలకపాడు పంచాయతీలో 16 మంది గ్రామ వలంటీర్లు సోమవారం రాజీనామాలు చేశారు. వీటి పత్రాలను పంచాయతీ కార్యదర్శి ఆర్వీ సత్యన్నారాయణకు అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పథకాలు గురించి వివరించి ప్రజల్లో తిరుగుతామని వారు తెలిపారు.

జిల్లా స్థాయి గుర్రపు పోటీల విజేతగా దేవరాపల్లి

దేవరాపల్లి: ఎ. కొత్తపల్లిలో నూకాంబిక పండగను పురస్కరించుకుని జిల్లా స్థాయి గుర్రపు పరుగు పందేలు నిర్వహించారు. పది గుర్రాలు పాల్గొనగా, విజేతగా దేవరాపల్లికి చెందిన రాఖీ గుర్రం నిలిచింది. తర్వాత వరుస స్థానాల్లో ఎం. అలమండ , అప్పన్నపాలెం, గవరవరం, అలమండ గుర్రాలు నిలిచాయి. వీటి యజమానులకు వరుసగా రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.2 వేల చొప్పున సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఇక్కడ నూకాలమ్మను వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ దర్శించుకున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న అనురాధ

- మండుటెండలో ప్రజలను కలుస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి



కృష్ణంపాలెంలో గిరిజన మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ

మాడుగుల: వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా గ్రామగ్రామాన తిరుగుతూ కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. తనను గెలిపిస్తే తన తండ్రి బూడి ముత్యాలనాయు డు మాదిరిగానే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని భరోసా ఇస్తున్నారు. మరలా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఇంకా మిగిలిన రోడ్లు, డ్రైనేజీ లు, తదితర సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. పార్టీ కేడర్‌తో కలసి జగనన్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ విజయమే లక్ష్యంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. మరో పక్క టీడీపీ నేతలు అంతంత మాత్రంగా నే తిరుగుతున్నారు.

ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

- చోడవరం ఆర్వో చిన్నికృష్ణ

చోడవరం: రాజకీయ పార్టీలు ప్రచారాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చోడవరం నియోజకవర్గం ఆర్వో జీఏ చిన్నికృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్షించారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, కోడ్ అమలుపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతీ రాజకీయ పార్టీ పాటించాలన్నారు. జెండాలు, బ్యానర్లు, కరపత్రాలు, మైక్‌సెట్లు, ప్రచార రథాలకు అన్నింటికి అనుమతి తీసుకోవాలన్నారు. దివ్యాంగులకు వీల్‌చైర్లు ఏర్పాటు చేశామన్నారు. రావికమతం మండలం చీమలపాడు, ములకలపాల్లి పోలింగ్ కేంద్రాలకు వచ్చే శివారు గ్రామాల ఓటర్ల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. తహసీల్దార్ వేణుగోపాలరావు, ఎలక్షన్ డీటీ నారాయణరావు, వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీల నాయకులు పాల్గొన్నారు.